భద్రాద్రికొత్తగూడెం
ఆదివారం 8 అక్టోబర్ 2023

ఒంగ్‌ష్టెప్స్

Double bubble gum, bubbles double.

కథ



సీహెచ్ అఖిల్, నల్గొండ.

ఏటర్ ఛ్యాండ్స్

అసలైన కథ!

...✍ మొర్రి గోపి

''తాతయ్యా! నేను ఓ కథ రాశాను. చదివి ఎలా ఉందో చెప్పు!'' అంటూ తన రచనను హనుమంత రావు చేతికి ఇచ్చాడు రాహుల్. మనవడు రాసిన కథను చదివి, రాహుల్ వైపు ఒకసారి ప్రశ్నార్థకంగా చూశాడు హనుమంత రావు. ''ఎలా ఉంది?'' అని అడిగాడు రాహుల్.

''ఒరేయ్! కథలో నాయకుడు ఉండాలి కదా! నువ్వు అడ్డ దారుల్లో జీవించే ప్రతి నాయకుణ్ణి నాయకుడిగా చెలామణి చేశావు. చెడు పనులు చేసేవాడు ఎప్పుడూ నాయకుడు కాలేడు. కథ కూడా మంచినే ఉద్బోధించాలి. కానీ, నీ కథలో నువ్వు నాయకుడిగా అనుకున్న పాత్ర.. అంతా అడ్డదారుల్లోనే ప్రయాణించింది. నువ్వు ఈ కథ ద్వారా.. చెడు మార్గంలో ప్రయాణిస్తే ప్రయోజనం అవుతారని పాఠకులకు చెప్పదలుచుకున్నావా?'' అని అడిగాడు. ''అలా అంటావేంటి తాతయ్య! ఈమధ్య నేను చూసిన సినిమాల్లో సకల వ్యసనాలు ఉన్నవాళ్లనే హీరోలుగా చూపిస్తున్నారు. అడ్డదారుల్లో అందలం ఎక్కేవారే హీరోలు. అలాంటి సినిమాలకే ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు'' అంటూ వివరణ ఇచ్చాడు రాహుల్. ఆ మాటలకు ఆయన నవ్వి.. ''కథా రచయితగా నువ్వు ఎప్పుడూ సమాజం మేలుకోరాలి. నువ్వు రాసే కథ ద్వారా చదివిన వారిలో మార్పు రావాలి. నలుగురికీ మేలు చేయకపోయినా ఫర్వాలేదు గానీ, అడ్డదారుల్లో వెళ్లేవారిని హీరోలుగా చిత్రీకరించి, సమాజానికి కీడు కలిగించడం మాత్రం తప్పు!'' అంటూ హితవు చెప్పాడు. పదో తరగతి చదువుతున్న రాహుల్ మీద సినిమాల ప్రభావం ఎక్కువ. అందుకే అలా రాశాడు. తాతయ్య మాటలతో.. సమాజాన్ని మంచివైపు నడిపించేదే అసలైన సాహిత్యం.. అని గ్రహించాడు.





ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 10 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.

పెద్దల మాట

ఉత్తమ సాహిత్యం సమ్మక్ జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. కాలక్షేప సాహిత్యం ఆలోచనల్ని పక్కదారి పట్టిస్తుంది.
- చాణక్యుడు

పూరించండి

_up _rab

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.

చదవండి

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Healthy

Ex : Heal

CUP, CRAB : ఫొటోల్లో ఉన్నవి

తెలుసుకుందాం

1. దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు?
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
2. ప్రపంచంలో లోతైన సరస్సు?
- లేక్ బైకాల్ (సైబీరియా)
3. యాలకులు మొక్కలోని ఏ భాగం నుంచి వస్తాయి?
- ఫలం

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా : zindagi@ntnews.com

ధర్మాతండాలో గోకరకాయ తోట

కూరగాయల సాగులో లాభాలే లాభాలు

- ఆసక్తి చూపుతున్న అన్నదాతలు
- ఒకపక్క వాణిజ్య పంటలు.. మరోపక్క కూరగాయలు
- కష్టం ఉన్నా.. రెట్టింపు స్థాయిలో ఫలితం
- సంతల్లో జోరుగా అమ్మకాలు
- ఖమ్మంతోపాటు ఇతర ప్రాంతాలకూ తరలింపు
- నిత్య ఆదాయమంటున్న రైతులు

చేగొమ్మ క్రాస్‌రోడ్డులో చిక్కుడు తోట

కూసుమంచి, అక్టోబర్ 7 : రైతులు తమ భూముల్లో కూరగాయలు పండిస్తూ మంచి దిగుబడులు సాధించి అధిక ఆదాయాన్ని పొందుతున్నారు. గతంలో కంటే భూగర్భ జలాలు భారీగా పెరగడంతో రైతన్నలు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించారు. నిత్య ఆదాయాన్ని తెచ్చిపెట్టే కూరగాయలు, ఆకుకూరలను సాగు చేస్తున్నారు. వాటిని స్థానికంగా, సంతల్లో అమ్ముకోవటానే ఖమ్మం రైతు మార్కెట్, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. కూసుమంచి మండలంలోని కూసుమంచి, కేశ్వాపురం, ధర్మాతండా, కొత్తతండా, తురక గూడెం, చింతకోతండా, లోక్యాతండా, జీళ్లచెరువు, గంగబండతండాలో రైతులు అధికంగా కూరగాయలు సాగు చేస్తున్నారు. సూర్యాపేట-ఖమ్మం రహదారిపై పలు దుకాణాలు ఏర్పాటు చేసి వాటిల్లో అమ్మకాలు చేస్తున్నారు. కూరగాయల సాగులో బాగా మెళకువలు తెలిసిన వీరు వ్యవసాయం కంటే కూరగాయల సాగే బాగుంటుందని చెబుతున్నారు. అయితే సీజన్ లేకపోతే ఒక్కోసారి నష్టాలు కూడా చవిచూడాల్సి వస్తుందని అంటున్నారు.

రకరకాల కూరగాయలు, ఆకుకూరలు

రైతులు మార్కెట్‌కు తగ్గట్టుగా కూరగాయలు పండిస్తున్నారు. ముఖ్యంగా చిక్కుడు, బీర, గోరుచిక్కుడు, కాకర, తెల్ల కాకర, టమాట, సోరకాయ, వంకాయ, దోసకాయ, పచ్చి మిర్చి, కాప్సికంతోపాటు కొందరు రైతులు బోడకాకర, పొట్లకాయ సైతం పండిస్తున్నారు. అన్నిరకాల ఆకుకూరలు బచ్చలకూర, తోటకూర, చుక్కకూర, పాలకూర, గోంగూర, మెంతికూర, పాన్నగంటికూర, సిరికూర, ఉల్లిఆకు వంటి వాటిని పండిస్తున్నారు. రోజువారీ ధరలు ఖమ్మం మార్కెట్ ఆధారంగా నిర్ణయిస్తున్నారు. సంతల్లో అమ్మే రైతులు ఖమ్మం మార్కెట్ ధరతోపాటు ఖర్చులు చూసుకొని రేట్లు నిర్ణయిస్తున్నారు. ఇలా వందలాది కుటుంబాలు కేవలం కూరగాయల వ్యాపారంపైనే జీవనాధారంగా గడుపుకుంటున్నారు.

సంతలు, మారు వేరంతో అమ్మకాలు

చుట్టుపక్కల వారాంతపు సంతల్లో రైతులు వ్యాపారాలు సాగిస్తున్నారు. నేలుగా ఖమ్మం పెద్ద మార్కెట్‌కు కూడా తరలించి అమ్ముకొంటున్నారు. వారాంతపు సంతల్లో కూసుమంచి సోమవారం, నాయక న్‌గూడెం బుధవారం, పాలేరు శుక్రవారం, తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు శనివారం, మోతే, నేలకొండపల్లి, నడిగూడెం వంటి సంతల్లో ఎక్కువగా అమ్మకాలు చేస్తున్నారు. రైతుల వద్ద పండే వాటితోపాటు ఖమ్మం నుంచి క్యారెట్, బీట్‌రూట్, బీన్స్, క్యాప్సికం, ఆలుగడ్డ, అల్లం, వెల్లుల్లి వంటి వాటిని తీసుకొచ్చి అమ్ముతున్నారు. సంతలే కాకుండా తట్టల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లి కూడా అమ్ముకుంటున్నారు. కూరగాయలు నిత్యం కావాల్సిన వస్తువు కావడంతో అమ్మకాలు బాగా సాగుతున్నాయి.

మేమే పండించి అమ్ముతున్నాం..

మేము మొదటి నుంచి కూరగాయలు పండించి అమ్ముతున్నాం. సంతలు వచ్చాక వాటిల్లో అమ్మకాలు చేస్తున్నాం. మాకున్న రెండెకరాల్లో కూరగాయలే పండిస్తాం. సంతలు లేని సమయంలో బేరగాళ్లకు సరుకు పోనేవాళ్లం.. కానీ ఇప్పుడు సంతలు వచ్చాక వారంలో మూడురోజులు సంతల్లోనే అమ్మకాలు చేసుకొంటున్నాం. మా దగ్గర లేని కొన్నిరకాల కూరగాయలను ఇతర రైతుల వద్ద కొని అమ్ముతున్నాం. టమాట, కాకర, ఆకుకూరలు, సోరకాయలు, బీరకాయలు పండిస్తున్నాం. కూరగాయల సాగులో మంచి లాభాలున్నాయి.

– కోటమ్మ, రైతు, ధర్మాతండా

సంతలో అమ్ముతున్నాం..

కోతలు లేని కరెంట్‌తోపాటు బావుల్లో పుష్కలంగా నీరు ఉండడంతో ఇబ్బంది లేకుండా కూరగాయలు పండిస్తున్నాం. గోరుచిక్కుడు, వంకాయ, టమాట వేశాను. బాగానే ఉన్నాయి. గతంలో ఖమ్మంలో రైతుబజారు ఉంటే అక్కడ అమ్ముకునే వాళ్లం. కానీ.. ప్రస్తుతం అది లేకపోవడంతో బయట తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తున్నది. సంతలో వ్యాపారం చేసే వాళ్లకు పోసి వస్తాం. మంచి ఆదాయం ఉంది. కష్టం కూడా ఉంది.

– జర్పుల రవి, రైతు, ధర్మాతండా

క్యాప్సికం పండిస్తున్నాం..

ప్రస్తుతం వ్యవసాయానికి డోకా లేదు. పుష్కలంగా నీరు, ఉచిత కరెంట్ ఉండడంతో రెండు సంవత్సరాలుగా క్యాప్సికం పండిస్తున్నాం. ఇతర కూరగాయలు కూడా పండిస్తాం. మార్కెట్‌లో క్యాప్సికం కిలో రూ.60 వరకు అమ్ముతున్నాం. కూరగాయల సాగులో మంచి లాభాలు వస్తున్నాయి.

– సావిత్రి, రైతు, రామచంద్రాపురం

- గ్రామగ్రామాన 'దళితబంధు'పైనే చర్చ
- మండలవ్యాప్తంగా 4,922 ఎస్సీ కుటుంబాలు
- వలసెళ్లిన వారు తిరిగి గ్రామానికి.. కాలనీల్లో సందడే సందడి
- ధ్రువపత్రాలు సమకూర్చుకునే పనిలో అంతా బిజీబిజీ
- పథకం అమలుకు ప్రతి గ్రామానికి ఓ ప్రత్యేకాధికారి నియామకం
- అర్హులను గుర్తించేందుకు అధికారుల కసరత్తు

బోనకల్లు ఆనందాల జల్లు

మండలంలో ర్యాలీ నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు (ఫైల్)

మధిర : సర్వేను పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

మధిర, అక్టోబర్ 7 : మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలంలో దళితవాడలన్ని సందడిగా మారాయి. మండలంలోని 22 గ్రామాల్లో మండల, జిల్లాస్థాయి అధికారులు దళితవాడల్లో పర్యటిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకుంటున్నారు. ప్రతి కుటుంబం నుంచి దళితబంధు పథకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధితోపాటు, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ప్రధానంగా 55 ఏళ్లుగా నాటి పాలనలో దళిత కుటుంబాలన్నీ వెనుకబాటుతనానికి గురయ్యాయి. అభివృద్ధి లేక, జీవనోపాధి కరువై, వలసలు పోయి బతుకుపోరాటం చేస్తున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ దళిత కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు దళితబంధు పథకాన్ని అమలుచేస్తున్నారు. వారి జీవనభ్యున్నతి కోసం, ఉపాధి కల్పన కోసం కృషి చేస్తున్నారు. ఖమ్మంజిల్లా మధిర నియోజకవర్గంలో తొలి విడతలో భాగంగా చింతకాని మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని 3,562 కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున దళితబంధు యూనిట్లు మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కింది. నాడు సీఎం కేసీఆర్ బోనకల్లు మండలం మొక్కజొన్నపంటనష్ట పరిశీలనకు వచ్చిన పుడు బోనకల్లు మండలానికి చెందిన దళిత మహిళలు ఆయన్ని స్వయంగా తమకు కూడా దళితబంధు పథకాన్ని వర్తింపజేయాలని వేడుకున్నారు. అంతకాక ముందే చైర్మన్ లింగాల కమల్‌రాజు అభ్యర్థన మేరకు ఇటీవల సత్తుపల్లి సభలో మంత్రి కేటీఆర్ సత్తుపల్లి నియోజకవర్గంతోపాటు, బోనకల్లు మండలాన్ని కూడా పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించారు. దీంతో మండలవ్యాప్తంగా దళిత సంఘాలు, బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో సంబురాలు అంబరాన్నంటాయి. ఆయా గ్రామాల్లో సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో కలెక్టర్ వీపీ గౌతమ్ బోనకల్లు మండలానికి జడ్పీ సీతాఎ ఇంజం వెంకటప్పారావు పర్యవేక్షణలో ఐదుగురు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. మండలాధికారులు 22 గ్రామాల్లో లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్నారు. జడ్పీ చైర్మన్ కమల్‌రాజు, మండల అధికారులు గ్రామాల వారీగా ఎస్సీల సామాజిక, ఆర్థిక స్థితిగతులు తెలుసుకుంటున్నారు.

మండలంలో 4,922 దళిత కుటుబాలు

మండలంలోని 22 గ్రామాల్లో 4,922 దళిత కుటుంబాలు ఉన్నట్లు సకలజనుల సర్వేలో తేలింది. వీటితోపాటు ప్రస్తుతం మరికొన్ని కుటుంబాలు పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

కుటుంబాల వివరాలు

ఆళ్లపాడు- 106, బోనకల్లు- 450, బ్రాహ్మణపల్లి- 269, చిన్నమిరపల్లి- 199, చిరుమోముల- 419, చొప్పకట్లపాలెం- 193, గార్లపాడు- 77, గోవిందాపురం ఎ- 89, జానకీపురం, సీతానగరం- 285, కలకోట- 427, గోవిందాపురం, లక్ష్మీపురం- 490, మోటమర్రి- 309, ముష్టికుంట్ల- 175, నారాయణపురం- 176, పెద్దబీరవల్లి- 133, రామాపురం- 75, రాపల్లె- 99, రాఘవాపాలెం- 368, రాయన్నపేట- 194, తూటికుంట్ల- 389, గృహాల్లో 4,922 ఎస్సీ కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి.

ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ.. వైరా నియోజకవర్గంలో గులాబీ జెండా రెపరెపలాడుతుందని, తన బావ మదన్‌లాల్ గెలుపు భాయమెందని స్పష్టం చేశారు. తెలంగాణ ఉన్నంత కాలం బీఆర్ఎస్ అధికారంలో ఉంటుందని అన్నారు. మనిషిరూపంలో ఉన్న దేవుడు కేసీఆర్ అని, తెలంగాణకు ఆయనే శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని అన్నారు. వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. తొలుత స్థానిక సాయిబాబా దేవాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు నల్లమల వెంకట్రేశ్వర్లు, యల్లంకి సత్యనారాయణ, వేల్పుల నర్సింహారావు, లావుడ్యా సోని, మూడు చిట్టిబాబు, భూక్యా కళావతి, గాదె నిర్మల, పాన్నెకంటి సతీశ్‌కుమార్, చెండ్ర నర్సింహారావు, చావా వెంకటరామారావు, యదళ్ల పల్లి వీర భద్రం, దుద్దుకూరి నాగేశ్వరరావు, పోలుదాసు కృష్ణమూర్తి, నున్నా రంగారావు, రోకటి సురేశ్, మల్లెల నాగేశ్వరరావు, సొబ్బని కోటేశ్వరరావు, మోదుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్

ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న బానోత్ మదన్‌లాల్

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశముంది
- జూలూరుపాడు పర్యటనలో ఎంపీ నామా నాగేశ్వరరావు
- మనిషి రూపంలో ఉన్న దేవుడు కేసీఆర్: రాములునాయక్
- బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం: మదన్‌లాల్

జూలూరుపాడు, అక్టోబర్ 7: రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశముందని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు తెలిపారు. అందుకని నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను బీజేపీ, కాంగ్రెస్ పాలిలు కాపీ కొట్టి తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రవేశపెడుతున్నాయని విమర్శించారు. జూలూరుపాడు మండలంలో శనివారం పర్యటించిన ఆయన.. స్థానిక ఆరికే ఫంక్షన్ హాల్లో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కి కానుకగా ఇవ్వాలని కోరారు. అనంతరం

గ్రామాల్లో అవగాహన

మండలంలోని 22 గ్రామాల్లో అధికారులు పర్యటిస్తూ దళితబంధు దరఖాస్తులు తీసుకుంటూనే పథకంపై పూర్తి అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికే జడ్పీ చైర్మన్ కమల్‌రాజు ఆయా దళితవాడల్లో తిరుగుతూ పలు సమావేశాల్లో దళితులకు భరోసా కల్పిస్తున్నారు. దీంతో రాష్ట్ర రాజధానితోపాటు పలు ప్రాంతాలకు పనుల కోసం వెళ్లిన దళిత కుటుంబాల వారు కోటి ఆశలతో, సీఎం కేసీఆర్‌పై నమ్మకంతో తిరిగి స్వగ్రామాలకు వచ్చేస్తున్నారు. బ్యాంకు అకౌంట్ లేనివారు, కుల ధ్రువీకరణ పత్రం లేనివారందరూ వాటికోసం పరుగులు పెడుతున్నారు.

దళితుల అభ్యున్నతే సీఎం కేసీఆర్ లక్ష్యం

దళితుల అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారు. దళితబంధుతో వారిలో ధైర్యం నింపారు. దళితవాడల్లో మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం 'దళితబంధు' కోసం బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయిస్తున్నారు. బోనకల్లు మండలంలోని దళితులందరికీ దళితబంధు పథకం మంజూరు చేయడం హర్షణీయం. 22 గ్రామాల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి దళితబంధు అందించేందుకు అధికారులు కృషిచేయాలి. దళితుల అభ్యున్నతికి ఇంతలా పని చేస్తున్న ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేరు.

– జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు